స్కెచ్:-

# వ్యాపార లక్షణాలు

రచన:— బి. విద్యాసాగర్

నేను టూత్‌పేస్ట్ కొందామని వొక ఫ్యాన్సీషాప్‌లోకి వెళ్లాను నేను వొక కంపెనీ పేరుచెప్పి టూత్‌పేస్ట్ అడిగితే, షాప్ యజమాని "అదెందుకుసార్! దండుగ! రెండు ట్యూబులు వున్న ఈ పెద్ద పేకిట్ తీసుకోండి. మీకు వొక మంచి టూత్‌బ్రష్ వుచితంగా యిస్తాము" అన్నాడు. దాని ఖరీదు యెంత అని అడిగాను. 'ఎంత! మూడురూపాయలు మాత్రం' అన్నాడు. సరేనని తీసుకున్నాను. ఇంతలో అతను "మంచి ఫౌంటెన్ పెన్స్ వున్నాయి తీసుకోండిసార్! మిగత కలాలలాగాకాదు. చక్కగా సున్నితంగా వ్రాస్తుంది." అని చెప్పి వొక కలం బలవంతంగా నా చేతిలో పెట్టాడు. మా తమ్ముడికి కలం కావాలి అడిగినట్లు జ్ఞాపకం వచ్చింది. సరేనని తీసుకున్నాను. "కెమిల్" బ్లూ యింక్ సార్! తీసుకోండి. పెద్దసీసా కొంటే మీకు కేలెండర్ వుచితంగా యిస్తాము అంటూ సిరా సీసా అంటకట్టాడు.

మీ పిల్లలకు నోట్‌బుక్స్ కావాలనుకుంటాను. మంచి నోట్‌బుక్స్ వున్నాయి. తీసుకోండి... ఆలోచించకండి...మా దగ్గర, మిగతా వాళ్ళదగ్గరకంటే వొక పదిపైసలు తక్కువే వుంటుందికాని, యెక్కువ యెన్నడూ వుండదు. ఎంత వొక డజన్ యిమ్మంటారా!"

నేను అరడజన్ చాలునని చెప్పాను. ఇచ్చాడు. "మాదగ్గర ప్రిన్స్ సేవింగ్స్ బ్లేడ్సు వున్నాయి. ఇమ్మంటారా! చాలా Smoothగావస్తుంది షేవ్! అందరూ మా దగ్గర ఆడిగి తీసుకు వెళ్తూవుంటారు. బహుశమీరు పేపర్లలో ప్రకటనలు చూసే వుంటారు. మేము మీకు వేరే చెప్పనక్కరలేదు. ఒక పేకెట్ యిమ్మంటారా! అన్నాడు. సరేనని తీసుకున్నాను.

"మీకు షేవింగ్ సోప్ అక్కర లేదా! ఇది చాలా మంచిది. అందరూ దీనినే వాడుతున్నారు." అంటూ షేవింగ్‌సోప్ యిచ్చాడు. "అన్నట్లు, టాయిలెట్ సోప్స్ సంగతి మరచిపోయాను. ఈ సోప్ తీసుకోండి సార్! చాలామంచిది. అంతా యిదే వాడుతున్నారు... ఎంత! ఒక డజన్ యిమ్మంటారా! మీరు డజన్ తీసుకుంటె, వొక అరవై పైసలు తక్కువ తీసుకుంటాము అంటూ వినిపించుకోకుండా వొక డజన్ సబ్బులు యిచ్చాడు. 'సర్ఫ్' పేకెట్ వొకటి తీసుకోండి. మీకు అవుసరం వుంటుంది. అని యిచ్చాడు. ఇంకా అక్కడవుంటే, ప్రమాదమని, నేను భావించి. బిల్లు చెల్లించి, బయట పడ్డాను. అతని వ్యాపార లక్షణం మనస్సులో మెచ్చుకున్నాను. ★

---

వేలం

## ప్రకటన

మహారాజశ్రీ యలమంచిలి ప్రి డి॥ మునసబు కోర్టువారి సముఖమునకు పెనుగొల్లు క్లయిం 372 63—64

E P. 42/70

పెనుగొల్లు విస్తృత సహకారపరపతి సంఘం శెక్రటరీవారు...వాది

దండు సూర్యనారాయణరాజు ... ప్రతివాది

పై నెంబరుకోర్టులో ప్రతివాది తాలూకు స్థిరాస్తి తే20-4-70దిని పగలు11 గ॥లు లగాయుతుసాయంత్రం 5 గ॥లు వరకు వేలం కాబడును కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు

విశాఖపట్టణం డి॥ యలమంచిలి సబురి॥ వమ్మవరం గ్రామం తాలుకు సర్వే79 రుయ 3-10 ట్లు. 1-254 హెక్టార్లు యినాం పల్లం పూరాలేదు. పన్ను రు 36-00 లు.

వాదికిమ్మత్తు రు 6000/ లు.

అఫీసినా కిమ్మత్తు రు 6820/లు.

గుంటూరు శ్రీహరిగారు

వాదితరపు వకీలు.

